www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 5 అక్టోబర్ 2024

లెప్రసీ, టిబిపై వైద్యాధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లా టీబీ, లెప్రోసి అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం డిస్ట్రిక్ట్ టీమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని వైద్యాధికారులకు ఒక రోజు శిక్షణతో అవగాహన కల్పించారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా టిబి, లేప్రోసి 2030నాటికి పూర్తిగా అంతం చేయడం మనందరి పంతం లక్ష్యంతో చేసే సేవలను ఏ విధంగా ఏఎన్ఎం లు, ఆశాలు యాప్‌లో అప్లోడ్ చేయాలనేది, విసదీకరంగా ట్రైనింగ్ ఇచ్చారు.

'ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలి'

నిరసన చేపడుతున్న యూనియన్ నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. పూతలపట్టు మండలం బండపల్లి గ్రామంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇసుకను ఉచితంగా ప్రజలకు ఇవ్వాలని, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు, పెండింగ్ క్లైమ్‌లన్ని ఇవ్వాలని కోరారు. యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇసుక ఉచితంగా ఇస్తామని చెప్పి ఇప్పుడు డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం బిల్డింగ్ వర్కర్స్‌కి ఎంతో అన్యాయం చేశారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం బిల్డింగ్ వర్కర్ల యొక్క సమస్యలను పరిష్కారం చేయాలని, బిల్డింగ్ వర్కర్స్ బోర్డులో ఉన్న డబ్బులను తిరిగి చెల్లించాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచివరం సురేంద్ర మాట్లాడుతూ ఎన్నికలకు మునుపు అనేక వాగ్దానాలు చేసిన చంద్రబాబు ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయవలసిన బాధ్యత చిత్తశుద్ధి చూపించవలసిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడే బాధ్యత ప్రభుత్వం పైన ఉందని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఆదాయం లేక అనేక రకాల అవస్థలు పడుతున్నారని వారి సమస్యలను సానుకూలంగా పరిశీలించి ఇసుక ఉచితంగా దొరికే విధంగా చూడాలని బిల్డింగ్ వర్కర్స్ అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని బిల్డింగ్ వర్కర్లకు వచ్చే నిధులను ఆ కార్మికులకే ఖర్చు పెట్టాలని సురేంద్రన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధరం, సరోజా కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కండి: కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంటరీ సిద్ధం చేయవలసి ఉన్నదని, అన్ని వర్గాల నుంచి సూచనలు సేకరిస్తున్నామని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జిఓలు, ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వన సంరక్షణా సమితి, ఎఫ్‌పిఓలు, ప్రొగ్రసివ్ ఫార్మర్స్, జిల్లా సమాఖ్య సభ్యులు, తదితరుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 5 ఏళ్లకు, 2047 నాటికి జిల్లా అభివృద్ధికి చేపట్టలవలసిన కార్యాచరణ ప్రణాళికల డాక్యుమెంటరీ సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో వైద్య సదుపాయాల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయ, ఉద్యాన, పశు సంపద, పరిశ్రమల అభివృద్ధికి సంబంధించి సూచనలు ప్రభుత్వానికి డాక్యుమెంటరీ రూపంలో సమర్పించాలని అన్నారు. ఇప్పటి వరకు రైతులు, ఎస్‌హెచ్‌జి గ్రూప్‌లు, ప్రభుత్వ ఉద్యోగుల నుండి కొన్ని సూచనలు సేకరించడం జరిగిందనన్నారు. జిల్లా స్థాయి విజన్ ప్లాన్ తయారీకి అక్టోబర్ 15న ఆఖరు తేది అని, సలహాలు, సూచనలు చేయాలని తెలిపారు. జెడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు. పుంగనూరు, కుప్పం ప్రాంతాలలో హార్టికల్చర్‌పై ఆధారపడి జీవిస్తున్న వారి సంఖ్య ఎక్కువ అని ఆ ప్రాంతాల్లో ఫుడ్ ప్రొసెసింగ్ ఇండస్ట్రీస్ రావలసి ఉన్నదని, దీనితో పాటు పశు సంపద అధికంగా ఉన్నందున డెయిరీ అభివృద్ధి చేయవలసి ఉందని సూచించారు. కార్యక్రమంలో జెసి విద్యాధరి, జెడ్‌పి సిఈఓ రవికుమార్ నాయుడు, సిపిఓ సాంబశివా రెడ్డి, హౌసింగ్ పిడి పద్మనాభం, డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభావతీ దేవి, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి రాజ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత ర్యాలీ

అంతలోనే రచ్చ రచ్చ

ముస్లింల ర్యాలీ

- అస్ఫియా మృతిపై పుంగనూరులో ముస్లింల ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న టీడీపీ ఇన్‌ఛార్జ్
- రాజకీయాలకతీతంగా చేపట్టిన ర్యాలీలో వారి జోక్యం ఏంటని పలువురి వాదన
- చల్లా బాబు అక్కడి నుంచి వెళ్లిపోయాక వర్గీయులతో మాటామాటా పెరిగి ఘర్షణ
- లాఠీ ఛార్జ్ చేసిన పోలీసులు
- స్టేషన్‌కు చేరిన పంచాయితీ
- ఇరువర్గాలూ పరస్పర ఫిర్యాదులు
- విషాద ఘటనను రాజకీయాలకు తెరలేపారంటూ విమర్శలు

ర్యాలీలో చల్లాబాబు

ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు పట్టణంలో చిన్నారి అస్ఫియా అదృశ్యం.. డీఐజీ, ఎస్పీ నేతృత్వంలో ఉత్కంఠ భరితంగా సాగిన దర్యాప్తులో ఓ సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌లో మూడు రోజుల తర్వాత చిన్నారి మృతదేహం కనిపించడం. ఇంకా కేసు దర్యాప్తులో ఉండడం వంటి పరిణామాలు జరుగుతుండగా.. ఆరు ఏళ్ల చిన్నారి మృతి పట్ల పుంగనూరు పట్టణంలో విషాదఛాయలు ఉన్నాయి. పలువురిని విస్మయానికి గురిచేసిన ఈ ఘటనపై మానవతా వాదులు ర్యాలీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా చిన్నారి మృతి పట్ల లోతైన దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యం. కాగా పుట్టెడుశోకంలో ఉన్న ఆ కుటుంబాన్ని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పరామర్శించారు. కాగా అస్ఫియా మృతి పట్ల అంజుమాన్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు శుక్రవారం మధ్యాహ్నం నమాజు అనంతరం పుంగనూరు పట్టణంలో రాజకీయాలకతీతంగా శాంతియుత ర్యాలీ చేలి చేపట్టారు. ఎంబీటీ రోడ్డు నుంచి గోకుల్ సర్కిల్ వరకూ సాగిన ర్యాలీ తిరిగి మళ్లీ తాజ్‌మహల్ థియేటర్ వద్దకు ర్యాలీ చేరుకుంది. అప్పటికే చిన్నారి అస్ఫియా కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్లాబాబు ర్యాలీ వద్దకు చేరుకున్నారు. ముస్లింలతో కలిసి కొంత దూరం ర్యాలీ చేపట్టారు. ఆయన అక్కడ నుంచి వెళ్లాక రాజకీయాలకతీతంగా చేపడుతున్న ర్యాలీకి రాజకీయ నాయకులను ఎందుకు తీసుకొచ్చారంటూ పలువురి మధ్య మాటామాటా పెరిగింది. అది కాస్త ఘర్షణ వాతావరణానికి దారితీసింది. దాడులు ప్రతి దాడులకు దిగారు. ఉద్రిక్తత పరిస్థితిని తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కొందరిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అదుపుచేసే క్రమంలో పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి చెదరగొట్టారు. ఎంబీటీ రోడ్డు పోలీసులు పెద్ద ఎత్తున పహారా ఏర్పాటు చేశారు. ఈ వ్యవహారంపై రెండు వర్గాల పంచాయితీ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ గొలుసుకట్టు వ్యవహారమంతా మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలకు వరకూ సాగింది. పోలీసులు జోక్యంతో ఆందోళనాకారులను చెదరగొట్టినా స్టేషన్ చేరిన పంచాయితీ తలనొప్పిగా మారిందని పోలీసుల వైపు నుంచి వినిపిస్తుండగా విషాదఘటనను కూడా రాజకీయాలకు వాడుకున్నారంటూ పట్టణంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాయకులు తీరును పలువురు తప్పుబడుతున్నారు. పుంగనూరులో ఇటీవల చోటుచేసుకుంటున్న ఘటనలపై అసహనం వ్యక్తం చేస్తున్న పరిస్థితి.

చిన్నారి మృతి ఘటన కలచివేసింది: రామచంద్ర యాదవ్

ఆరేళ్ల చిన్నారి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన తనను కలచివేసిందని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ అన్నారు. స్థానిక ఎల్‌ఐసీ రోడ్డులోని ఆయన నివాసంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అస్ఫియా ఘటనలో బాధ్యులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. చిన్నారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తక్షణమే రాష్ట్రంలో మున్సిపాలిటీ, నగరపాలక కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న ఘటనలపై తక్షణమే ప్రభుత్వం స్పందించాలన్నారు. నేరాల కట్టడికి కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

అత్యంత దారుణమైన ఘటన: తంబళ్లపల్లి ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పుంగనూరు: అదృశ్యమైన చిన్నారి అంతలోనే మృత్యువాత పడడం అత్యంత దారుణమైన సంఘటనని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అన్నారు. పట్టణ వైసీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉబేదుళ్ల కాంపౌండ్‌లోని అస్ఫియా తండ్రి అజ్మతుల్లా ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి ధైర్యంగా ఉండాలని, తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ బాషా, కౌన్సిలర్ అమ్ము, మాజీ ఛైర్మన్ పక్రుద్దీన్ షరీఫ్, రాజేష్, సూరి తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి: చల్లా బాబు

ప్రజాశక్తి-పుంగనూరు: చిన్నారి అస్ఫియా అనుమానాస్పంగా మృతి చెందిన కేసును లోతైన దర్యాప్తు చేసి కారకులను కఠినంగా శిక్షించాలని టీడీపీ పుంగనూరు ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి కోరారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేసి కారకులను కఠినంగా శిక్షించేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు సయ్యద్ సుహేల్ బాషా, మాధవ రెడ్డి, మోహన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, జనసేన నేత పగడాల రమణ తదితరులు పాల్గొన్నారు.

కేసును త్వరగా ఛేదించాలి

ప్రజాశక్తి-సోమల: పుంగనూరులో అనుమానాస్పందంగా చిన్నారి మృతి చెందిన కేసును పోలీసులు వెంటనే ఛేదించాలని సోమల, నంజంపేట గ్రామాలలో ముస్లిం, మైనారిటీలు ర్యాలీ చేపట్టారు. కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిన్నారి అస్ఫియా మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలంటూ సిపిఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని గాంధీ విగ్రహం ఎదుట కొవ్వొత్తుల నిరసన చేపట్టారు. నాయకులు నాగరాజు, యశ్వంత్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక కుటుంబమంతా ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు గ్రామానికి చెందిన నాగరాజా రెడ్డి కుటుంబం శుక్రవారం ఇంటిలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కుమారుడు దినేష్ 22, భార్య జయంతి 45, కుమార్తె సునీత 26 నలుగురు కలిసి ఇంటిలోనే పురుగుల మందు సేవించారు. కొద్దిసేపటి తర్వాత అరుపులు విన్న గ్రామస్తులు వారి పరిస్థితిని చూసి 108కు సమాచారం ఇచ్చారు. వారిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న సిఐ లక్ష్మీనారాయణ, ఏఎస్ఐ ఆంజనేయులు రెడ్డి అక్కడకు చేరుకొని వివరాలను ఆరాదీశారు. కాగా బెట్టింగ్‌లో రూ.20లక్షలు అప్పులు ఉండడమే ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

టార్గెట్ల పేరుతో వేధించడం తగదు

తపాలా సిబ్బంది నిరసన

ప్రజాశక్తి-వి కోట: టార్గెట్ల పేరుతో తమను వేధించడం ఆపాలని వి కోట మండలంలోని తపాలా శాఖ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ పేలుపు మేరకు శుక్రవారం రెండవ రోజు తపాలా కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూరన్ నాయకులు మాట్లాడుతూ టార్గెట్లు కోరుతూ సిబ్బందిని ఇబ్బందులకి గురిచేయడం మానుకోవాలని తమ న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఆఫీసు సిబంది యూనియన్ నాయకులు శ్రీనివాసులు, త్యాగరాజు, మురళీ, శ్రీధర్, తిమ్మరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.500ల కోసం తండ్రి హత్య

ప్రజాశక్తి- గుడిపల్లి: ఖర్చులకు డబ్బులు ఇవ్వలేదని కొడుకు తండ్రిని హత్య చేసిన సంఘటన శుక్రవారం మిట్టూరు గ్రామంలో జరిగింది. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుడిపల్లి మండలం మిట్టూరు గ్రామానికి చెందిన వెంకటేష్ (76) గత కొంత కాలంగా తనకు వస్తున్న పింఛన్ డబ్బులను ఆదా చేసుకుంటూ ఉండేవాడు. అతని కొడుకు సోమశేఖర్ (36)కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యభర్తలు ఇద్దరూ కూలి పనులు చేసుకుని జీవించేవారు. సోమశేఖర్ మద్యానికి బానిసై తరచూ డబ్బులు ఇవ్వాలని తండ్రితో గొడవ పడుతూ ఉండేవాడు. ఇటీవల వెంకటేష్‌కు పింఛన్ డబ్బులు రావడంతో గురువారం రాత్రి తనకు రూ.500లు ఇవ్వాలని తండ్రితో గొడవ పడిన సోమశేఖర్ తండ్రి తలపై కర్రతో తీవ్రంగా కొట్టాడు. దీంతో వెంకటేష్ అక్కడికక్కడే మరణించాడు. మృతునికి సోమశేఖర్‌తోపాటు ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సోమశేఖర్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించండి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ సత్యనారాయణ పురం పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు. ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణకు పలు సూచనలు ఇచ్చారు.

ఘనంగా ఆర్‌కె జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్థానిక రుక్మిణి కృష్ణ స్వామి జూనియర్ కళాశాల 18వ ఫ్రెషర్స్ డేలో కళాశాల కరస్పాండెంట్ డీకే బద్రీనాథ్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సయ్యద్ మౌలానా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఎంతో క్రమశిక్షణగా నేర్పుతూ లక్ష సాధన కోసం కృషి చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్‌కె జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు డీకే అధికేశవ నాయుడు, సత్యప్రభ ఎంతో ఉన్న శాస్త్రంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2024లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు శ్రీరాములు రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

'భౌగోళిక రాజకీయ పరిస్థితులు గందరగోళం'

- ఇంధన భద్రతను పెంపొందించుకోవాలని కేంద్రానికి చిత్తూరు ఎంపీ సూచన

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: భౌగోళిక రాజకీయ పరిస్థితులు గందరగోళానికి దారితీయనున్నాయని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆందోళన వ్యక్తం చేస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులే దీనికి నిదర్శనం అన్నారు. ఈ పరిణామాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుందని ఆయన తెలిపారు. ఎదురవుతున్న ఈ సవాళ్లకు ప్రతిస్పందనగా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి భారత ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చమురు దిగుమతి వనరులను వైవిధ్యపరచడం, దేశీయ ఇంధన ఉత్పత్తిని వేగవంతం చేయడం, ముఖ్యంగా పునరుత్పాదక ఇంధనాలలో, అస్థిర మధ్యప్రాచ్య ఇంధన మార్కెట్లపై భారతదేశం ఆధారపడటాన్ని తగ్గించడం కీలకమన్నారు. భారతదేశం తన ఇంధన భద్రతను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో భౌగోళిక రాజకీయ షాక్‌ల నుంచి తనను తాను రక్షించుకునేందుకు వీలవుతుందని తెలిపారు. సంభావ్య సంఘర్షణ చెత్త ప్రభావాల నుంచి దేశాన్ని రక్షించడానికి విధాన నిర్ణేతలు తప్పనిసరిగా ముందస్తు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యప్రాచ్య చమురుపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఇంధన వనరులను వైవిధ్యపరచడం ద్వారా, భారతదేశం ఈ తుఫానును నుంచి బయటపడేందుకు వీలవుతుందని ఎంపీ సూచించారు.

ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి



ధ్వజారోహణం



శ్రీవారికి పట్టువస్త్రాలు తెస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి- తిరుమల: శ్రీవారి సేవకులు ప్రతి భక్తునిలో శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శిస్తూ, అత్యంత భక్తి, అంకితభావంతో, క్రమశిక్షణతో ఉత్తమమైన సేవలను అందించాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు కోరారు. తిరుమల ఆస్థాన మండపంలో శుక్రవారం శ్రీవారి సేవకులను ఉద్దేశించి ఈవో మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు సేవలందించేందుకు దాదాపు 4వేల మంది శ్రీవారి సేవకులను టీటీడీ ఆహ్వానించిందన్నారు. భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవలు, ప్రత్యేకంగా అన్నప్రసాదం, తాగునీరు, లడ్డూ ప్రసాదాల పంపిణీ, శ్రీవారి ఆలయం, కల్యాణకట్ట, బయటి ప్రదేశాల్లో క్యూ లైన్ల నిర్వహణ, అనేక కార్యక్రమాలలో శ్రీవారి సేవకుల సేవలను కొనియాడారు. అనంతరం శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమలలోని కల్యాణవేదిక వద్ద ఏర్పాటుచేసిన ఫలపుష్ప, అటవీ, శిల్ప, ఫొటో ప్రదర్శనశాలలను టీటీడీ ఈవో, అదనపు ఈవో ప్రారంభించారు. వివిధ శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాళ్లను అభినందించారు. జేఈవో గౌతమి, సివిఎస్‌వో శ్రీధర్, ఉద్యానవన డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఫారెస్ట్ డిప్యూటీ కన్జర్వేటర్ శ్రీనివాసులు, ఎస్వీ ప్రిన్సిపాల్ వెంకట్రమణా రెడ్డి, సీపీఆర్‌వో డాక్టర్ టి.రవి పాల్గొన్నారు.

మీడియా సెంటర్ ప్రారంభం

తిరుమలలోని రాంభగీచా- 2 విశ్రాంతి భవనం మొదటి అంతస్తులో శుక్రవారం మధ్యాహ్నం టీటీడీ ఈవో, అడిషనల్ ఈవో, సివిఎస్వో శ్రీ శ్రీధర్ మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. ఈఓ మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయ్యేంతవరకు రాంభగీచా- 2 రెండవ అంతస్తులో మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక అన్నప్రసాదం సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ తొమ్మిది రోజుల్లో జరిగే వివిధ ధార్మిక కార్యక్రమాలు సంబంధించి మీడియాకు ఎప్పటికప్పుడు ప్రెస్‌నోట్స్, ఫోటోలను పిఆర్ డిపార్ట్‌మెంట్ విడుదల చేస్తుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులకు శ్రీవారి వైభవాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సిపిఆర్‌వో డాక్టర్ టి.రవి, పిఆర్ఓ (ఎఫ్ఏసీ) కుమారి పి.నీలిమ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో తొలిరోజైన శుక్రవారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవేంకటేశ్వరస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ముఖ్యమంత్రి బేడి ఆంజనేయస్వామివారి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకట చౌదరి స్వాగతం పలికారు. ఆ తరువాత ముఖ్యమంత్రి ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదమంత్రోచ్ఛారణతో వేద పండితులు ఆశీర్వదించారు. టీటీడీ ఈఓ ముఖ్యమంత్రికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి రామ్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర, ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రం 5.45 నుండి 6 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని ప్రాశస్త్యం. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని, పరివార దేవతలైన శ్రీ అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి వారిని, ధ్వజపటాన్ని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు, ఆగమ సలహాదారులు, టీటీడీ ఈవో శ్యామలరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీటీడీ డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో మొదటి రోజైన శుక్రవారం రాత్రి స్వామివారి దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీటీడీ ముద్రించిన 2025వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. 12 పేజీల క్యాలెండర్లు 13.50 లక్షలు, పెద్ద డైరీలు 8.25 లక్షలు, చిన్నడైరీలు 1.50 లక్షలు, టేబుల్ టాప్ క్యాలెండర్లు 1.25 లక్షలు, శ్రీవారి పెద్ద క్యాలెండర్లు 3.5 లక్షలు, శ్రీపద్మావతి అమ్మవారి పెద్ద క్యాలెండర్లు 10 వేలు, శ్రీవారు శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్లు 3 లక్షలు, 6 షిట్ క్యాలెండర్లు 50 వేలు, టీటీడీ స్థానిక ఆలయాలు 10 వేలు, తెలుగు పంచాంగం క్యాలెండర్లు 2.50 లక్షల కాపీలను టీటీడీ ముద్రించింది. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో, అదనపు ఈవో పాల్గొన్నారు. 2025 టీటీడీ డైరీలు, క్యాలెండర్లు అక్టోబరు 5వ తేదీ నుండి తిరుమల, తిరుపతిలో అందుబాటులో ఉంటాయి. అక్టోబరు రెండో వారం నుండి ఇతర ప్రాంతాల్లో భక్తులకు అందుబాటులో ఉంటాయి.

తిరుమలలో ఎటువంటి అపచారం జరగలేదు

వదంతులను నమ్మకండి: టీటీడీ

తిరుమల శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా తొలిరోజైన ధ్వజారోహణం నాడు, ధ్వజస్తంభంపై గరుడ ధ్వజపటాన్ని ఎగురవేసే తాలూకు కొక్కి, విరిగిపోయిందని, ఇది అపచారమని కొన్ని ప్రసార మాధ్యమాల్లో, సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వదంతులు వస్తున్నాయి. శ్రీవారి భక్తులు ఇటువంటి వదంతులు నమ్మవద్దని టిటిడి కోరింది. సాధారణంగా బ్రహ్మోత్సవాల మునుపే ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేసుకోవడం ఆనవాయితీ. ఏవైనా భిన్నమైన వస్తువులు ఉంటే వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చడం సంప్రదాయం. అందులో భాగంగానే భిన్నమైన ధ్వజపటం తాలూకు కొక్కిని అర్చకులు తొలగించి దాని స్థానంలో కొత్త దాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అంతలో దీనిని అపచారం జరిగినట్లుగా కొన్ని ప్రచార మధ్యమాలు ప్రసారం చేయడం దురదృష్టకరం. తిరుమలలో ఎటువంటి అపచారం జరగలేదని, భక్తులు ఇటువంటి వదంతులు నమ్మవద్దని టీటీడీ తెలిపింది.

ఎంపీడీవోగా అమరనాథ్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండల ఎంపీడీవోగా అమరనాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా ఎర్రావారిపాళ్యం మండలం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. మండల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను టీడీపీ నాయకులు మోహన మురళి, గంగయ్య, వెంకటేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో సత్కరించారు.

విద్యుత్ శాఖ ఏఈగా రంగనాథ్..

వెదురు కుప్పం విద్యుత్ శాఖ ఏఈగా రంగనాథ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సబ్ ఇంజనీర్ మనోహర్ ఏఈని సత్కరించారు.

పూతలపట్టు ఎంపీడీవోగా నాగరాజు

ప్రజాశక్తి -పూతలపట్టు: మండల ఎంపీడీవోగా నాగరాజు బాధ్యతలు చేపట్టారు. ఐరాల మండలంలో పనిచేస్తూ పూతలపట్టుకు బదిలీపై వచ్చారు. 25పంచాయతీల అభివృద్ధికి పని చేయనున్నట్లు ఆయన తెలిపారు.

కార్వేటినగరం ఎంపీడీవోగా చంద్రమౌళి

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల అభివృద్ధి అధికారిగా చంద్రమౌళి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విజయపురం మండలం నుంచి ఇక్కడకి బదిలీపై వచ్చారు. సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఎక్సైజ్ సీఐగా సత్యనారాయణ

- ఎస్ఐగా శ్రావణ్‌కుమార్

శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం ఎక్సైజ్ సీఐగా సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దుల నుంచి అక్రమ రవాణా అరికడతానన్నారు. నాటుసారా తయారీ, అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతానన్నారు. ఎక్సైజ్ ఎస్ఐ శ్రావణ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కడప జిల్లా నుంచి బదిలీపై వచ్చారు.

ఇది మడుగు కాదు రోడ్డే..

ప్రజాశక్తి-వి కోట: మండల కేంద్రమైన వి కోటలోని భారత్ నగర్లో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మురుగు నీరు వెళ్లకుండా రోడ్డుపై నిల్వ ఉంది. ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. గత రెండు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు భారత్ నగర్‌లో నీరు ఇంకిపోకుండా ఎక్కడికి అక్కడ నిలువ ఉంటూ స్థానికుల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. సమ్మంధిత అధికారులు స్పందించి నిల్వ ఉన్న నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. జదేవిధంగా నీరు నిల్వ ఉంటే దోమలు ప్రబలి విష జ్వరాలతో అవస్థలు పడే పరిస్థితి నెలకొంటుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: కుప్పంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల ఎగ్జామ్ ఫీజులు అధికంగా వసూలు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ కుప్పం కమిటీ కార్యదర్శి నాగార్జున తీవ్రంగా ఖండించారు. కాలేజ్ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కుప్పంలో మాట్లాడుతూ ఫస్ట్ సెమిస్టర్ పరీక్ష ఫీజు రూ.1188గాను అధికంగా రూ.2100, మూడవ సెమిస్టర్ గాను రూ.1342 ఉంటే రూ.2300, ఐదవ సెమిస్టర్ ఫీజు రూ.1400 ఉంటే రూ.2400 వసూలు చేయడం దారుణమన్నారు. ఈ విషయాన్ని కాలేజీ యాజమాన్యాన్ని ప్రశ్నించగా తమ ఇష్టం వచ్చినట్లు వసూలు చేస్తాం.. అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విశ్వవిద్యాలయ అభివృద్ధికి సమిష్టి కృషి

ప్రజాశక్తి-గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని వీసీ ఆచార్య దొరస్వామి, కుల సచివులు ఆచార్య కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం విశ్వ విద్యాలయంలో భోధనేతర సంఘం సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే కంచెర్ల శ్రీకాంత్ తోడ్పాటు అందిస్తున్నారన్నారు. మరింత అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వర్సిటీలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, జె.భాస్కర్, హేమాక్షి ఆచారి, గోవిందప్ప తదితరులను విశిష్ట అతిథులుగా ఆహ్వానించి సత్కరించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ యస్.నరేష్, ఉపాధ్యక్షులు కుమార్, సహాయ కార్యదర్శి మురళీమోహన్, కోశాధికారి కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యం.. అధ్వానం

ప్రజాశక్తి-విజయపురం(నగరి): నగరి పట్టణ పరిధిలో పారిశుధ్యం ఆధ్వానంగా మారింది. ఎక్కడ చూసినా కదలని మురుగు.. వదలని కంపు అన్న చందంగా పరిస్థితి తయారైంది. అసలు పూడిక తీత పనులు చేపట్టి ఏళ్లు గడుస్తోందని స్థానికులంటున్నారు. పిచ్చి మొక్కలతో కాలువల్లో మురుగు పారడం లేదు. నగరి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే మార్గంలోనే పరిస్థితి అధ్వానంగా ఉంటే ఇక మండలంలో పరిస్థితి అధికారులు ఏ మాత్రం పట్టించుకుంటారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాలువల్లో పేరుకుపోయిన మురుగును శుభ్రం చేయించాలని కోరుకుంటున్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-కుప్పం టౌన్: పట్టణంలోని కొత్తపేట కురుమాయిపురం ప్రాంతంలో పారిశుధ్య పనులను కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, కుప్పం పురపాలక సంఘం కోర్ కమిటీ సభ్యులు కన్నన్ పర్యవేక్షించారు. స్థానికంగా మురికి కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి, మురికి నీరు సిమెంటు రోడ్లపై ప్రవహిస్తుండడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలు కన్నన్‌తో పాటు మాజీ ఎంపీటీసీ కృష్ణన్‌ల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే సమాచారాన్ని పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాస రావు దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ పారిశుధ్య కార్మికులను ఆదేశిస్తూ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. త్వరితగతిన పారిశుధ్య పనులు పూర్తి కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పారదర్శకంగా ఉపాధి పనులు

- ఏపీడీ ఉమావాణి

రికార్డులు తనిఖీ చేస్తున్న ఏపీడీ

ప్రజాశక్తి-విజయపురం(నగరి): ఉపాధి పనులు పూర్తి పారదర్శకంగా చేపట్టాలని అధికారులను ఉపాధి హామీ ఏపీడీ ఉమావాణి తెలిపారు. శుక్రవారం నగరి ఎంపీడీవో కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మండలంలో 2023 – 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.10,58,23,686ఖర్చులకు సంబంధించి సీఆర్‌పీలు చేపట్టిన తనిఖీల్లోని నివేదికలను పరిశీలించారు. అందులో మండలంలో ఎక్కువగా కందకాలు పనులు, చెరువులో పూడికతీత పనులు, కాలువలో పూడికతీత పనులు, పండ్ల తోటల పెంపకం పనులు జరిగినట్లు గుర్తించారు. కాగా ఎక్కువ శాతం పనులు బాగానే జరిగినట్లు గుర్తించారు. కొన్ని పంచాయతీలలో మస్టర్లలో వ్యత్యాసాలు, మొక్కలు చనిపోయిన అంశాలు రావడం తేల్చారు. అదేవిధంగా తెరని పంచాయతీలో సంఘమిత్ర, యంపిపి స్కూల్‌లో పనిచేసే స్వీపర్‌కి రూ.25674 బినామీ మస్టర్లు వేసినట్లు నిర్ధారించి సస్పెండ్ చేశారు. కృష్ణ రామాపురం పంచాయతీలో వంద రోజులు పని పూర్తి అయిన కారణంగా ఒకరి పేరుపై ఒకరు పనులు చేసి రూ.68504మస్టర్లు వేసి పేమెంట్ చేశారని, ఆ పంచాయతీకి సంబంధించి ఏపీడి ఎంక్వయిరీ వేశారు. అదేవిధంగా 10పంచాయతీలకు సంబంధించి రూ.14600పెనాల్టీ వేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఏపీడి శోభన్ బాబు, ఎంపీడీవో సతీష్, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నప్ప, జెడ్పిటిసి గాంధీ, ఏపీఓ కవిత, జేఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వ కృషి: ఎమ్మెల్సీ



ప్రజాశక్తి-రామకుప్పం: పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని రైతులకు పశువులు, గొర్రెలు, మేకల షెడ్ల (మిని గోకులాలు) నిర్మాణ అనుమతి పత్రాలను అందించారు. వారు మాట్లాడుతూ పాడి పరిశ్రమలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులకు ఉపయోగంగా ఉండేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం మిని గోకులాలను మంజూరు చేస్తోందన్నారు. తొలి విడతలో మండలానికి 126షెడ్లు ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం తెలిపిందన్నారు. కార్యక్రమంలో ఆనంద్‌రెడ్డి, నరసింహులు, మునస్వామి, ఆంజనేయ రెడ్డి, నారాయణ, చలపతి, రామమూర్తి, సుబ్రీ, బాలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కమిషనర్


ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న నాయకులు, కమిషనర్

ప్రజాశక్తి-కుప్పం టౌన్: పట్టణ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం పట్టణ పరిధిలోని 22వ వార్డు నందు కౌన్సిలర్ సురేష్ ఆధ్వర్యంలో కమిషనర్ వార్డు బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పురపాలక సంఘం టిడిపి మహిళా అధ్యక్షురాలు శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 4000వినతులు అందాయని, వాటన్నిటిపై సమగ్ర విచారణ జరిపి, అర్హులందరికీ పథకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దాము, కుప్పం నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, ఎన్డీఏ కూటమి నాయకులు నరేష్, కానిపాకం వెంకటేష్, భాగ్యలక్ష్మి, త్రిలోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ లోపల.. చెత్త వేస్తే చర్యలు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ లోపల చెత్త చెదారం వేస్తే కఠిన చర్యలు తప్పవని కొత్తపల్లి సర్పంచ్ డివి డిల్లెయ్య అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో చుట్టూ ప్రక్కల నిర్వహించిన ప్రహరీ గోడ చుట్టూ పనికిరాని చెత్తాచెదారం వెయ్యడం, స్కూల్ గ్రౌండ్‌ను అపరిశుభ్రంగా ఉంచడం లాంటి పనులు చేస్తూ చట్టాన్ని అధికమిస్తే కఠిన చర్యలు తప్పవని బోర్డు ఏర్పాటు చేశారు.

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
O.E.P.No. 04 of 2023
Arb.Case No. 01 of 2020

Between:
S. John Paul @ Balaji, S/o. M. Sathyanathan, aged about 36 years, residing at No.20, Jeenis Road, Saidapet, Chennai – 600015, Tamil Nadu. **. . . Decree Holder**
And:
R. Chinnaswamy Naidu, S/o. Late R. Doraswamy Naidu, Hindu, aged about 57 years, residing at D. No.24/11, Lakshminagar Colony, Chittoor Town and District – 517001. **. . . Judgment Debtor**

NOTICE UNDER ORDER 21 RULE 34

The above mentioned decree holder filed the above E.P. to execute the regular registered sale deed infavour of decree holder for the E.P. schedule mentioned properties by you (Judgment debtor) under Order 21 Rule 34 of C.P.C. The said case is stands posted to **01-11-2024** for objections if any may appear at 10.30AM before the above said court either in person or through an Advocate, otherwise the matter will be decided Exparte.

BY ORDER OF THE COURT

Chittoor,
Dt.23-09-2024,

K.C. KISHOR KUMAR,
V. SHASHIKALA,
Advocates, Chittoor.
Cell No:9440357551

Enclosed: Draft Sale deed

IN THE COURT OF THE VIII ADDL. DISTRICT JUDGE OF CHITTOOR
O.E.P.No. 04 of 2023
Arb.Case No. 01 of 2020

Between:
S.John Paul @ Balaji,S/o M. Sathyanathan, aged about 36 years, Hindu, Business, residing at No.20, Jeenis Road, Saidapet, Chennai, Tamilnadu – 600 015. . . . **Decree-holder/Claimant**
And:
R. Chinnaswamy Naidu, S/o late R.Doraswamy Naidu, Hindu, aged about 57 years, R/at D.No.24/11, Lakshminagar Colony, Chittoor Town and District - 517001. **. . . Judgment-debtor/Respondent**

Sale Deed for in pursuance of the Memorandum of Understanding dated 15-06-2016 in connection with the award Arb.Case No.01/2020 dated 16-11-2021 on the file of Sole Arbitrator (A.Thiyagarajan) District & Sessions Judge (Retd.), G2, Rajni Kothanda Graha Flats, 83, 10th Avenue, Ashok Nagar, Chennai– 600 083 as per orders in E.P.No.04/2023

S A L E D E E D

Whereas this sale deed is made on this____________________executed by Smt Sunkara Sridevi, VIII Addl. Distrrrict Judge, Chittoor on behalf of the Judgment-debtor/ respondent namely R.Chinnaswamy Naidu, S/o late R.Doraswamy Naidu, Hindu, aged about 57 years, residing at D.No.24/11, Lakshminagar Colony, Chittoor Town and District being the respondent in Arb.Case No.01/2020 and judgment-debtor in O.E.P.No.04/2023 on the file of VIII Addl.District Judge, Chittoor as the FIRST PART.

A N D

S.John Paul @ Balaji, S/o M.Sathyanathan, aged about years, residing at No.20, Jeenis Road,Saidapet, Chennai – 600 015, Tamilnadu State being the Claimant in Arb.Case No.01/2020 and the decree-holder in O.E.P.No.04/2023 on the file of VIII Addl. District Judge, Chittoor as SECOND PART.

WITNESSETH:

Whereas the claimant filed the case in Arb.Case No.01/2020 dated 16-11-2021 on the file of Sole Arbitrator (A.Thiyagarajan) District & Sessions Judge (Retd.), G2, Rajni KothandaGraha Flats, 83, 10th Avenue, Ashok Nagar, Chennai – 600 083 for directing the respondent to execute a Registered Sale deed in favour of the claimant in respect of the claim petition schedule property in pursuance of Memorandum of Understanding dated 15-06-2016 at the expenses of the claimant, failing which the same may be done through process of the court and directing the respondent to deliver the possession of the claim petition schedule property, failing which the same may also be done through process of court.

Whereas the case is awarded on 16-11-2021.

Whereas the claimant paid the total consideration and the respondent received the same by executing the Memorandum of Understanding in favour of the claimant and agreed to execute regular Regd. Sale deed as and when directed by the claimant.

Whereas the respondent failed to execute Registered sale deed as per the award dated 16-11-2021 in Arb.Case No.01/2020.

Whereas the decree-holder filed the above O.E.P.No.04/2023 in Arb.Case No.01/ 2020 for execution of registered sale deed through process of court for and on behalf of the judgment-debtor.

Whereas the 1st part in pursuance of award dated 16-11-2021 in Arb.Case No.01/ 2020 and also as per the orders in O.E.P.No.04/2023 on the file of VIII Addl.District Judge, Chittoor, the present office and on behalf of the Judgment-debtor, the deed is being executed to conveying right, title and possession absolutely in favour of the 2nd part in respect of schedule mentioned property as described hereunder. Hence the 2nd part is entitled to enjoy the schedule mentioned property with absolute title by herself.

S C H E D U L E

1st ITEM : Chittoor District – Chittoor Sub-District – Chittoor Mandal – Murakambattu Gram Panchayat – No.81, Murakambattu Revenue Village Accounts:-
Dry – Survey.No.525-2 full extent Ac.1.98 cents in this
1st item: East : Channel, North : Land of Vijayasimha Reddy,
West : Land of Raman Mudali, South : Land of Raman Mudali
In between Ac.0.23 cents or 0.093 hectors full
2nd item: East : Land of T.Mani, North : Land of Raman Mudali,
West : Land of Sivanandam Reddy, South : Land of Raman Mudali,
In between Ac.0.02½ cents or 0.010 hectors full
In this well etc., 1/8th share
Dry Survey No.523 full extent Ac.0.11 cents in this
East : Channel, North : Land of Govindaswamy,
West : Land of T.Mani, South : Lake Poramboke
In between Ac.0.02 ¾ cents or 0.011 hectors full
2ND ITEM : Chittoor District – Chittoor Sub.District – Chittoor Mandal – Murakambattu Gram Panchayat – No.81 Murakambattu Revenue Village Accounts:
Dry Survey No.612 full extent Ac.0.50 cents in this Ac.0.25 cents or 0.101 hectors full.
Dry Survey No.525-2 full extent Ac.1.98 cents in this Ac.0.51 cents or 0.206 hectors full.
Dry Survey No.525-2 1 ½ /8th share of extent Ac.0.06 cents or 0.024 hectors land and well etc., and 1 ½ / 6th share of 3 HP motor, service No.69 and full right of 3 HP motor and service No.1606.
3RD ITEM : Chittoor District – Chittoor Sub.District – Chittoor Mandal – Murakambattu Gram Panchayat – No.81 Murakambattu Revenue Village Accounts:
Dry Survey No.612 full extent Ac.0.50 cents in this Ac.0.25 cents or 0.101 hectors full.
Dry Survey No.525-2 full extent Ac.1.98 cents in this Ac.0.50 cents or 0.202 hectors full.
Dry Survey No.525-2 1 ½ / 8th share of extent Ac.0.06 cents or 0.024 hectors land and well etc., and 1 ½ / 6th share of 3 HP motor. Full right in Service No.69 and 3 HP motors, Service No.1606.
Dry Survey No.523 full extent Ac.0.11 cents in this Ac.0.02 ¾ cents or 0.011 hectors full.
4TH ITEM: Chittoor District – Chittoor Sub.District – Chittoor Mandal – Murakambattu Gram Panchayat – No.81 Murakambattu Revenue Village Accounts:
Dry Survey No.523 full extent Ac.0.11 cents in this Ac.0.01 ½ cents or 0.006 hectors full.
Dry Survey No.525-2 full extent Ac.1.98 cents in this Ac.0.23 ¾ cents or 0.096 hectors full.
5TH ITEM : Chittoor District – Chittoor Sub.District – Chittoor Mandal – Murakambattu Gram Panchayat – No.81 Murakambattu Revenue Village Accounts:
Dry Survey No.525-2 full extent Ac.1.98 cents in this
1st item: East :Government Channel, West : Land of Veeraraghava Reddy,
North : Land of Thandraya Mudali, South : land of Raghupathi
In between Ac.0.23 cents or 0.093 hectors full.
2nd item : East : Land of Raghupathi, West : Land of Veeraraghava Reddy,
North : Land of Chinnabba, South : Survey No.523
In between Ac.0.02 cents or 0.008 hectors full
In this well 1/8th share, 3 HP motor, current service 3/16th share.
Dry Survey No.612 full extent Ac.1.29 cents in this
East : Lands of P.Govinda Mudali and Thandrayamudali,
North : Land of Raman Mudali and others, West : Lake, South : Lake
In between Ac.0.50 cents or 0.202 hectors full.

- VIII Addl. District Judge,Chittoor.

నిబద్ధతతో పనిచేయాలి

ప్రజాశక్తి-శాంతిపురం: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సంఘ మిత్రులకు ఈవో లీడర్లకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యురాలు విజయభారతి మాట్లాడుతూ గ్రామాలలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఈ వెలుగు సంఘాలు ఏర్పాటు చేశారని, ఈ సంఘం అభివృద్ధిలో మీ యొక్క పాత్ర కీలకమైనదిని కాబట్టి ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేసి సంఘంలోని సభ్యుల అభివృద్ధికి పాటుపడాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టే పథకాల గురించి మహిళలకు తెలియజేసి వాటిని వారు ఉపయోగించు కునేలా చేయాలన్నారు. మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం అందించడంలో చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారని వాటిని ఉపయోగించుకుని ప్రతి ఒక్కరూ వృద్ధిలోకి రావాలని ఆకాంచిచారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, ఆర్ఎస్ మని, రమేష్, అనసూయ, శ్యామలమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చిత్తూరు పుర ప్రజల దాహార్తిని తీర్చడానికి అమృత్ పథకం అనుసంధానంగా ఏషియన్ మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు(ఏఐబీ) అడవిపల్లి రిజర్వాయర్‌కు ఇచ్చిన నిధులతో పైపు లైన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి చిత్తూరుకు నీరు అందించాలిసిందిగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం నగరపాలక అధికారులతో కలసి సమీక్షించారు. అధికారులు స్పందిస్తూ పైపు లైన్ పనులు ప్రారంభించాలంటే నేషనల్ హైవే అధికారుల అనుమతులు కావాలని కోరారు. అందుకు తగ్గ అనుమతులు మంజూరుకు చర్యలు చేపడతాం అని ఎమ్మెల్యే తెలిపారు. అడవిపల్లి రిజర్వాయర్ ద్వారా 0.785టీఎంసీ నీటిని చిత్తూరు పుర ప్రాంతానికి త్వరగా కేటాయించాలని నీటి పారుదల మంత్రిని కోరారు. దామల చెరువు వద్ద 37 ఎం.ఎల్.డి. వాటర్ ట్రీట్మెంట్ సైట్ సమస్యను పరిష్కరించాల్సిందిగా రెవెన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న నగర పాలక కమీషనర్ నరసింహ ప్రసాద్, తిరుపతి ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బారాయుడు, చిత్తూరు ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారి పుష్పగిరి నాయక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విష్ణు వర్ధన్ రెడ్డి, నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.

హమ్మయ్య.. ఎట్టకేలకు ప్రమాదం తప్పింది

- మొగిలి ఘాట్‌లో లారీకి బ్రేక్ ఫెయిల్
- చాకచక్యంగా లారీని అదుచేసిన డ్రైవర్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న మొగిలి ఘాట్‌లో శుక్రవారం మరో భారీ ప్రమాదం తప్పింది. భారీ లోడ్‌తో వస్తున్న లారీకి బ్రేక్ ఫెయిల్ కావడం.. డ్రైవర్ చాకచక్యంగా అదుపుచేయడంతో ప్రమాదం తప్పింది. అటుగా వెళుతున్న ప్రయాణికులు కళ్తెదుటే లారీ అదుపుతప్పడం.. అంతలోనే లారీ అదుపుకావడంతో హమ్మయ్య అంటూ ఊపిరిపీల్చుకున్నారు.

అసలేం జరిగిందంటే..

ఓ లారీ తాడిపత్రి నుంచి బంగారుపాళ్యం మండలంలోని ఓ ఫ్యాక్టరీకి రా మెటీరియల్ తరలిస్తూ మొగిలి ఘాట్ వద్దకు చేరుకుంది. అక్కడికి చేరుకొనే సమయానికి లారీ బ్రేక్ పనిచేయకపోవడంతో లారీని డ్రైవర్ చాకచక్యంగా రహదారి పక్కనున్న గోతిలోకి దించేశాడు. దీంతో భారీ ప్రమాదం తప్పింది. ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు.

అత్యాధునిక వైద్య సౌకర్యాలతో స్మైల్ డెంటల్

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: స్థానిక గాంధీ రోడ్డులో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య సౌకర్యాలతో డెంటల్ హాస్పిటల్ ను శుక్రవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరులో మెరుగైన డెంటల్ వైద్యం కోసం స్మైల్ డెంటల్ ఆసుపత్రిని చిత్తూరు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్మైల్ డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఎక్కడా లేనివిధంగా డెంటల్ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దంత వైద్యం కోసం బెంగళూరు చెన్నై లాంటి నగరాలకు వెళ్లకుండా చిత్తూరులోని అధునాతన వైద్య పరికరాలతో మెరుగైన డెంటల్ వైద్యం అందించనున్నట్లు తెలిపారు.

వివాదాస్పద భూముల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: వివాదంలో ఉన్న భూములను పరిష్కరించేందుకు తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ చర్యలు చేపట్టారు. శుక్రవారం మండలంలోని కరిపిరెడ్డిపల్లి ఎస్టి శ్మశాన స్థలం పరిశీలించి వారికి వివాదంలో ఉన్న 15సెంట్లు భూమిని పరిష్కరించి 30సెంట్లు శ్మశాన స్థలాని కేటాయించారు. అలాగే మండలంలోని తుంబ గ్రామ రెవిన్యూకు సంబంధించి హైకోర్టులో గల ఫిల్‌పై క్షేత్రస్థాయిలో ఆక్రమణకు గురైన కుంటను పరిశీలించి పూర్తి నివేదికను కలెక్టర్ పంపనున్నట్లు తెలిపారు. సర్వేలు లావణ్య విర్వోలు నవీన్, చంద్రయ్య, సచివాలయ సర్వేయర్‌లు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

- ముగ్గురి అరెస్ట్

ప్రజాశక్తి-విజయపురం(నగరి): గంజాయి విక్రయ, కొనుగోలు చేస్తున్న ముగ్గురు యువకులను నగరి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద 1.5కిలో గంజాయిని స్వాదీనం చేసుకొన్నారు. సీఐ మహేశ్వర్ తెలిపిన వివరాలు మేరకు.. నగరి రూరల్ మండలం నాగరాజు కుప్పం ఓ రైస్‌మిల్లు సమీపంలో తమిళనాడులోని అరక్కోణంకు చెందిన హుస్సేన్(22), నరేంద్రన్ అలియాస్ మోడీ అలియాస్ అజిత్ రణ (25), ఓజి కుప్పానికి చెందిన కే.హరీష్(21)లు అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 1.5కిలో గంజాయి, రెండు మోటార్ సైకిళ్లు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని నగరి మండల డిప్యూటీ తహశీల్దార్‌కు అప్పగించారు. అనంతరం వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. వీరిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను అభినందించారు.

IN THE COURT OF THE 1ST ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR.
O.S.No. 16 of 2022

Between:
K. Sivarajulu Naidu .. Plaintiff.
And:
A.C. Balakrishna and 7 others .. Defendants

SUIT SUMMONS TO THE 4TH DEFENDANT

TO
D4) A.B.Nithyanandam,
S/o A.C.Balakrishna,
Driver. residing at D.No.2-51, Obanapalli Village,Pantrampalli Post, Chittoor Mandal & District.

Sir, Please take notice that the above suit is posted to 14-10-2024 for your appearance before the said court. Please be present on the said date before the said court at 10-30 A.M. either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.

Hearing date: 14-10-2024

J. MAHESWAR, M.A.LL.B.,
Advocate- Chittoor
Cell No: 83741 73270

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE,CHITTOOR
G.O.P.No.400 of 2023

Between:
1.M.Raghavan,S/o M.Rangan
2.R.Madhavi W/o R.Rangan
3.M.Gowramma,W/o P.Muniswamy
All are residing at D.No.3-13, Lakshmipuram VTC,Bairanganipalle Rural, Kuppam Post and Mandal, Chittoor Dist. **...Petitioners**
And:
NIL **... Respondents**

GENERAL NOTICE

Sir,
Please take notice that the petitioners have filed the above Guardian O.P. for appointment of 2nd Petitioner R.Madhavi as a guardian to the 1st petitioner M.Raghavan. The above case is posted to **14-10-2024** for general notice. If anybody have objections, please appear before the said Hon'ble Court on that day at **10-30 A.M** either in personal or through an Advocate, otherwise the matter will be decided as per law.

SCHEDULE

Chittoor District-Kuppam-Kuppam Sub District- Khatha No.50,Vacant Survey No.46/3 situated in Bairuganipalle Village of Vacant Plot in one acre with the following boundaries
East: Lands of Dayanidhi, West: Road
North: Kuppam Gudipalli Link Road,
South:R.Essan Land

Sd/- **L.MUNASWAMY NAIDU**
Advocate for the Petitioners
Place: Chittoor, Date 02-10-2024